## పంట కాలువల ద్వారా రైతుల
# ఆరుతడి పంటలను కాపాడాలి

జనగామ, ఆగస్టు 11 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి పసునూరి దేవేందర్ దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా రానున్న 45రోజుల పాటు పూర్తి స్థాయి మోటార్ల ద్వారా గోదావరి జలాలను నిరంతరాయంగా లిఫ్ట్ చేసి రైతుల పంటలను కాపాడేందుకు సాగు నీరు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం ఉమ్మడి వరంగల్ హన్మకొండ నగరం చింతగట్టులోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో ఈ ఎన్ సి రమేష్ ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ఆయన హాజరయ్యారు.జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సైతం పాల్గొన్న ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ లో వర్షాలు కురవకపోతే గోదావరిలో నీటి ప్రవాహం తగ్గే ప్రమాదం ఉందని కావున సమ్మక్క సారాలమ్మ బ్యారేజిని పూర్తి స్థాయిలో నింపి పెట్టుకోవాలని తెలిపారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను సెప్టెంబర్ చివరి వరకు పూర్తి స్థాయిలో 9మోటార్ల ద్వారా పంపింగ్ చేయడానికి అవకాశం ఉంటుందని వెల్లడించారు. మొత్తం 9మోటార్లను నిరంతరాయంగా నడుపగలిగితే రోజుకు 2 వేల క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేయగలమని దింతో రానున్న 45 రోజులలో 15 టీఎంసిల నీటిని వాడుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ధర్మసాగర్ నుండి ఘనపూర్ వరకు టన్నెల్ పనులు పూర్తి అయినప్పటికీ ఇప్పటి వరకు టన్నెల్ వాడుకలోకి రాలేదని టన్నెల్ ను వెంటనే వాడుకలోకి తీసుకురావాలని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు ఆరుతడి పంటలు, కొన్ని చోట్ల వరి నాట్లు వేసుకున్నారని దేవాదుల రిజర్వాయర్లలో నీటి నిలువల ద్వారా పంటలకు సాగు నీరు అందించే అవకాశలను పరిశీలించి రైతులకు సాగు నీరు విడుదల చేయాలని అన్నారు. అలాగే అన్ని రిజర్వాయర్లలో వాటర్ లేవల్స్ మెయింటేన్ చేసేందుకు వర్కింగ్ మాన్యూవల్ రూపొందించాలని సూచించారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలో రామప్ప, ధర్మసాగర్, ఘనపూర్ రిజర్వాయర్లు చాలా కీలకం అయినవి అని ఈ రిజర్వాయర్లలో లేవల్స్ మెయింటేన్



చేయడం చాలా ముఖ్యమని అన్నారు. దేవాదుల ఫేజ్ -3 ప్యాకేజీ -6 పనులు నత్త నడకన నడుస్తున్నాయని అన్నారు. ప్యాకేజీ-6 ద్వారా 4నియోజకవర్గాలలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. కాంట్రాక్టర్లను అడిగితె బిల్లులు రావడం లేదని అంటున్నారని కానీ ఇప్పటికే పెండింగ్ బిల్లుల విషయాన్నీ మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళమని రెండు మూడు రోజుల్లో బిల్లులు క్లియర్ అవుతాయాని అన్నారు. అధికారులు వెంటనే పనుల్లో వేగం పెంచాలని సూచించారు. వచ్చే యాసంగి వరకు పాలకుర్తి వరకు నీరు అందించే విధంగా పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. గండి రామారం ఎత్తిపోతల పథకంలో లిఫ్ట్ -2పనులు పూర్తి అయ్యాయని లిఫ్ట్ -1పనులు కొనసాగుతున్నాయని కానీ అనుకున్న విధంగా పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. లిఫ్ట్ -1పనులు పూర్తి చేసి లిఫ్ట్ -3పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. అక్టోబర్ చివరి నాటికి లిఫ్ట్ -1పనులు పూర్తి చేసి యాసంగికి రైతులకు సాగు నీరు అందించాలని తెలిపారు. ఆ దిశగా అధికారులు, కాంట్రాక్టర్లు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు,గండ్ర సత్యనారాయణ రావు, సిఈ సుధీర్, ఎస్ఈలు సీతారాం, దర్శన్, డిఈలు, ఈఈలు, ఇతర నీటి పారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కు తరలిన మార్కెట్ కమిటీ
# దినసరి వేతన కార్మికులు


నిజామాబాద్ ఆగస్టు 11,(డీ కే చాటింపు): దినసరి వేతనాలతో 20 సంవత్సరాలుగా నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో పనిచేస్తున్నామని,గత రెండు నెలలుగా వేతనాలు రాకపోవడం తో కుటుంబం పస్తులు ఉండే పరిస్థితి ఉందని వెంటనే వేతనాలు ఇప్పించి ఆదుకోవాలని దినసరి వేతన సిబ్బంది యూనియన్ అధ్యక్షుడు మల్లేశ్,ప్రధాన కార్యదర్శి కృష్ణ ,కోశాధికారి ఒడ్డెన్న మంగళవారం కలెక్టరెట్ కు తరలి వెళ్ళారు. అనంతరం ఇంచార్జీ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు.దినసరి వేతన కార్మికులతో కలిసి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు నీరడి లక్ష్మణ్,జిల్లా అధ్యక్షుడు రాజకుమార్ లు ఇంచార్జీ కలెక్టర్ ను కలిశారు.రెగ్యులర్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు నెల నెల వేతనాలు తీసుకుంటున్నారు కదా , దినసరి కార్మికులకు వేతనాలు నెల నెల ఇవ్వాలని మార్కెట్ కమిటీ చైర్మన్,అధికారులను అడిగితే బడ్జెట్ పై నుండి రాలేదని సమాధానం చెబుతున్నారని వాపోయారు. దినసరి కార్మికులకు 2 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని లేని పక్షం లో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పక్షాన రిలే నిరహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు.



యూనియన్ సభ్యులువీరేందర్,ఒడ్డెన్న, ఉపాధ్యక్షులు ప్రకాష్, లక్ష్మణ్,సహాయ కార్యదర్శి కిషన్,ముఖ్య సలహాదారులు విజయ,లత,కార్యవర్గ సభ్యులు సుగుణ,లలిత,లావణ్య అనురాధ, లక్ష్మీ, రాణి, అఖిల,పద్మ,సాయిలు, యెన్ .లావణ్య,గంగాధర్ , శ్రవణ్,నరేష్ ,మహిపాల్ , రాజేందర్, గంగాదాస్, సాయి రాజ్ , భాను ప్రశాంత్ , అంజద్ లు కలెక్టర్ ను కలిశారు.

## ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి - - బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి..!!!

ఎల్బీనగర్ ఆగస్టు 11 (డీకే చాటింపు) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ ఇచ్చిన 'హర్ ఘర్ తిరంగా' పిలుపులో భాగంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మంగళవారం ఉదయం తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా కాదని, దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు, భారతీయుల ఐక్యతకు ప్రతీక అని అన్నారు.దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి భారతీయ పౌరుడు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ జెండాతో ఫోటో దిగిన అనంతరం ఢ్రుతీస్త్రఢ్రుతీఱతీఖఅస్త్రు.ఇశీఎ వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేసి దేశభక్తి భావాన్ని చాటుదామని బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగా.. హర్ దిల్ తిరంగా.. జై హింద్!



## స్థానిక నాయకులు ఆర్కల కామేష్ రెడ్డి చొరవతో వరద నీటి సమస్యను పరిష్కారం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ధన్యవాదాలు



మహేశ్వరం, ఆగస్టు 11 (డీకే చాటింపు) వర్షా కాలంలో కురిసే వర్షాలకు పైన ఉన్న 40కాలనీల వరద అంతా వచ్చి శ్రీధర్ కాలనీ మరియు బాలాజీ కాలనీలు వరద నీరుతో ముంపునకు గురవుతున్న నేపథ్యంలో శ్రీధర్ కాలనీ ఎదురుగా ఉన్న డ్రైనేజీ అవుట్ లెట్ దగ్గర పాత కల్వర్టు ప్రాంతం లో కొత్త పైప్ లైన్ ఔట్ లెట్ కట్టాలని గతంలో ఇక్కడ ఉన్న వరద నీటి సమస్యను స్థానిక నాయకులు ఆర్కల కామేష్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకొని తక్కువ బడ్జెట్ ఉన్న కూడా ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా ముందుకు కదిలి వారి సమస్యను దూరం చేసిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలుపట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన బాలాజీ కాలనీ వాసులు.ఇలాంటి సమస్యలు మరెన్నో చోట్ల ఉన్న కూడా ఆయా కాలనీ వాసుల వినతులు స్వీకరించి ప్రజలకు సమస్యలు లేకుండా చేసేందుకు అన్ని విధాల అవసరమైన బడ్జెట్ ను తీసుకువచ్చి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని మేడమ్ గారి ఆధ్వర్యంలో వారి సంపూర్ణ సహకారంతో ఒక్కొక్కటిగా పరిష్కారం చేసుకుందామని తెలియజేసిన మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి ఈ సందర్భంగా వారు కూడా ప్రజలందరి తరపున కూడా మేడమ్ కి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలాజీ కాలనీ అధ్యక్షుడు శాంత మూర్తి,శ్రీనివాస్ రెడ్డి, హరిబాబు మరియు కమల్.



# హనుమకొండ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సభ



హనుమకొండ అబ్బు ప్రసాద్ రెడ్డి (డీకే. చాటింపు): తలసేమియా,సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 2026 ఆగస్టు 15వ తేదీ నుంచి పెన్షన్ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో సోమవారం కృతజ్ఞత సభను నిర్వహించారురెడ్‌క్రాస్ పాలకవర్గం, తలసేమియా--సికిల్ సెల్ చిన్నారులు, వారి తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ అండ్ సమాచార శాఖ మంత్రి, హనుమకొండ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా హనుమకొండ జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయ్, రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం తలసేమియా, సికిల్ సెల్ బాధితుల పెన్షన్ రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రెడ్‌క్రాస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తలసేమియా సికిల్ సెల్ చిన్నారులు, వారి తల్లిదండ్రుల మధ్య ఉండటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిన్నారులందరికీ ఆశీస్సులు అందజేస్తూ, వారి తల్లిదండ్రులకు మీరు ఒంటరిగా లేరు. మీ పిల్లల కోసం ప్రభుత్వం ఉందన్నారు. మీ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తలసేమియా అనేది కేవలం చిన్నారి ఆరోగ్యానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదని, ఆ కుటుంబం మొత్తం జీవితాన్ని ప్రభావితం చేసే సమస్య అన్నారు. ప్రతి నెలా రక్తం కోసం ఆసుపత్రులకు రావడం, వైద్యం చేయించుకోవడం, మందులు తీసుకోవడం వంటి పరిస్థితులతో పాటు, పిల్లల ఆరోగ్యం గురించి తల్లిదండ్రులు నిరంతరం ఆందోళన చెందాల్సి వస్తోందన్నారు. ఒకవైపు బిడ్డ ఆరోగ్యం, మరోవైపు ఆర్థిక భారం ఉండటంతో ఆ కుటుంబాలు ఎదుర్కొంటున్న బాధను ప్రభుత్వం అర్థం చేసుకుందని తెలిపారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తలసేమియా, సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు పెన్షన్ అందించే నిర్ణయం తీసుకుందని, ఆగస్టు 15వ తేదీ నుంచి పెన్షన్ ప్రారంభం కానుందని తెలిపారు.ఇది కేవలం పెన్షన్ కాదు.ఒక చిన్నారికి అండ, ఒక కుటుంబానికి భరోసా ఒక తల్లిదండ్రికి ధైర్యం అని మంత్రి పేర్కొన్నారు.తలసేమియా లేని తెలంగాణ కోసం అందరం కలిసి పనిచేయాలి.రాబోయే రోజుల్లో తెలంగాణను తలసేమియా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ఇది ప్రభుత్వం ఒక్కటే సాధించగలిగే కార్యక్రమం కాదని, ప్రభుత్వం, రెడ్‌క్రాస్, జిల్లా పాలక మండళ్లు, జిల్లా యంత్రాంగం, వైద్యులు, రక్తదాతలు, స్వచ్ఛంద సంస్థలు, యువత అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తలసేమియాపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని, అవసరమైన పరీక్షలను సకాలంలో చేయించుకునేలా ప్రజలను చైతన్యపరచాలని, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తలసేమియా చిన్నారులకు అవసరమైన రక్తం నిరంతరం అందేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత పెద్ద సంఖ్యలో రక్తదానానికి ముందుకు రావాలని, తలసేమియా చిన్నారుల కోసం నిరంతర రక్త సరఫరా ఉండేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని కోరారు.హనుమకొండ రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి ప్రశంసించారు.రక్త సేవలు, తలసేమియా చిన్నారులకు సహాయం, ఆరోగ్య సేవలు, ఇతర సామాజిక కార్యక్రమాల ద్వారా రెడ్‌క్రాస్ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. హనుమకొండ రెడ్‌క్రాస్ చేస్తున్న కృషిని అభినందిస్తూ, సంస్థకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. హనుమకొండలో రెడ్‌క్రాస్ బలంగా పనిచేస్తున్న తరహాలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రెడ్‌క్రాస్ సొసైటీలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రెడ్‌క్రాస్ హెల్ప్ డెస్క్, జిల్లా పాలక మండలి, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హ కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చూడాలని అన్నారు.ఈ చిన్నారుల విషయంలో ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. ఇప్పుడు సమాజం కూడా తన వంతు బాధ్యత తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి. ప్రభుత్వం ఒక్కటే కాదు... మనందరం కలిసి పనిచేసినప్పుడే తలసేమియా లేని తెలంగాణ సాధ్యమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రాసిన తొలి లేఖ తలసేమియా, సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలనే అంశంపైనే అన్నారు. తలసేమియా, సికిల్ సెల్ చిన్నారుల కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక, వైద్యపరమైన ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, ఇప్పుడు పెన్షన్ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు,రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు తలసేమియా చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హనుమకొండ పాలకవర్గం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శాలువా, షీల్డ్‌తో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్, రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, బాశెట్టి హరిప్రసాద్,మున్సిపాలిటీ కమిషనర్ టి. వెంకన్న, ఆర్డీవో వెంకటేష్, ఏసీపీ పూనాటి నర్సింహారావు, డి డబ్ల్యూ ఓ విశ్వజ, డీఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, రెడ్‌క్రాస్ సిబ్బంది, తలసేమియా--సికిల్ సెల్ చిన్నారుల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం మహాసభ విజయవంతం



నిజామాబాద్ ఆగస్టు11(డీ కే చాటింపు): అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ నిజామాబాద్ డివిజన్ 5వ మహాసభ స్థానిక కోటగల్లి ఎన్ఆర్ భవన్ లో అగ్గు ఎర్రన్న అధ్యక్షతన జరిగింది. ముందుగా ఏఐకేఎంఎస్ జెండాను సీనియర్ నాయకులు అగ్గు ఎర్రన్న జెండాను ఎగురవేశారు. అమరవీరులను స్మరిస్తూ మహాసభకు ముం దుగా రెండు నిమిషాలు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించినారు.మహాసభకు ముఖ్య అతిథిగాహాజరైన అఖిల భారత రైతు కూలీ సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులుఆకుల పాపన్న మాట్లాడుతూ దేశంలో పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచి పెట్టారని అలాగే , శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల వెల్లువ ఈ దేశా పీడిత ప్రజలకు దిశా దశ నిర్దేశించిన పోరాటాలని ఆకుల పాపన్న అన్నారు.పాలకుల నిర్లక్ష్యం మూలంగా నదుల ద్వారా రెండు వేల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నదని దీనివల్ల 60వేల ఎకరాలు భూమికి సాగునీరు లేక బీడు భూములుగా మారాయని పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టడంలో పాలకవర్గ ప్రజాప్రతినిధులు 40 శాతం వరకు లంచాలు తీసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం 2020లో మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం సందర్భంగా రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను ఇదివరకు నెరవేర్చాలేక పోయారని దీనివలన రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ప్రస్తుతము మన భారతదేశ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని రైతుల నుండి భూములు బెదాకల్ చేస్తున్నారు. పాలకవర్గ పార్టీలకు రైతాంగం పట్ల ఎలాంటి ప్రేమ లేదని కేవలం మన దేశ సంపాదనంతటిని ఆదాని అంబానీలకు అంటగట్టుతున్నారని భూమయ్య అన్నారు. జిల్లాలో బోధన్ చక్కెర ఫ్యాక్టరీల భూములు అఖిలభారత రైతు కూలీ సంఘం ఘనత అని భూమయ్య అన్నారు.అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి మాట్లాడుతూ నగరానికి కూత వేటు దూరంలో ఉన్న సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించి దాన్ని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడిపించాలని దీని వలనఅనేక మంది రైతులకు మరియు కూలీలకు ఉపాధి దొరుకుతు ందని సాయి రెడ్డి అన్నారు. కార్యక్రమంలో దేవాదాత్ బస్సీ, జే.పీ.గం గాధర్, చిన్నయ్య, గోపాల్, బి. దేవా స్వామి, ముత్యాల నారాయణ, రాపానిగంగాధర్, బి.సాయిలు, కొరటి పల్లి గంగాధర్, సుమన్, సరోజన, నరసవ్వ, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపేట మండల చౌక ధరల దుకాణాల డీలర్ల సంఘం అధ్యక్షులుగా జి. సుధాకర్ రెడ్డి

### -ఏకగ్రీవంగా మండల కమిటీ ఎన్నిక...
### -నూతన అధ్యక్షునికి పలువురి సత్కారం...

నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట మండల చౌక ధరల దుకాణాలు (రేషన్ షాపులు)డీలర్ల సంఘం అధ్యక్షులుగా నారాయణపేట మండలం సింగారం చౌక డిపో డీలర్ జి.సుధాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల చౌక ధరల దుకాణాలు(రేషన్ షాపులు)డీలర్ల సంఘానికి జరిగిన ఎన్నికల్లో సుధాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వరుసగా మూడు సార్లు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షునిగా ఈయన ఎన్నికవుతూ వస్తున్నారు.నూతన అధ్యక్షుడు రేషన్ డీలర్ల సంక్షేమం కోసం తన అమూల్యమైన సేవలను అందిస్తున్న నేపథ్యంలో మళ్లీ ముచ్చటగా మూడవసారి మండల,పట్టణ చౌక డిపో డీలర్లు ఆయనను మండల చౌక డిపో డీలర్ల సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమాచారం. నారాయణపేట తాహసిల్దార్ అమరేందర్ కృష్ణ మంగళవారం మండల డీలర్ల సంఘం అధ్యక్షుని శాలువాతో సత్కరించి అభినందించారు.అలాగే తాహసిల్దార్ ను చౌక డిపోల డీలర్ల సంఘం అధ్యక్షులు శాలువాతో సత్కరించారు.నారాయణ పేట మండల ఆతరైజ్డ్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి. గౌరవ అధ్యక్షులుగా కె. శ్రీనివాస్ రెడ్డి,అధ్యక్షు లుగా జి.సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్. వెంకటయ్య,ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, కోశాధికారిగా కె.సుధాకర్ ఎన్నికయ్యారు.



